నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం । 1 । అక్టోబర్ । 2024 । పేజీలు : 14



## మీ సేవలు నేటితరం వారికి స్ఫూర్తిదాయకం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



2 లో

# డంపింగ్ యార్డ్ కోరల్లో మహానగరం








నివాస పరిసర ప్రాంతాల్లో చెత్త డంపింగ్

చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లో

నగరం విస్తరిస్తున్న శాశ్వత పరిష్కారం చూపని వైనం

మహానగరం తీరు పై త్రీ నగరం ప్రజల మండిపాటు

డంపింగ్ యార్డుకు కరువైన ప్రభుత్వం స్థలాలు

2 లో

# రచ్చ... రచ్చ

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ : నయిమ్ నగర్ బ్రిడ్జి రచ్చ.... రచ్చ గా మారింది. సోమవారం నయిమ్ బ్రిడ్జి వద్ద కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీ లకు చెందిన నేతలు బాహాబాహికి దిగడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితి చోటు చేసుకుంది. సోమవారం ఉదయం 11 గంటలకు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ నయిమ్ నగర్ బ్రిడ్జి వద్ద మీడియ సమావేశం నిర్వహించారు. ఈ మిగతా 8లో..

కాంగ్రెస్ వర్సస్ బీఆర్ఎస్

నయిమ్ నగర్ బ్రిడ్జి పై నేతల మధ్య తోపులాట

రంగ ప్రవేశం చేసిన పోలీసులు

మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ అరెస్ట్

## మహిళల ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం

సంవత్సరానికోసారి స్క్రీనింగ్ చేయించుకోవాలి

బాల్య వివాహాల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి

ఆరు నెలల వరకు పిల్లలకు తల్లి పాలు పట్టించాలి

ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

5 లో





8 లో

సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు

## పటిష్ట ఏర్పాట్లు చేయండి

మేయర్ గుండు సుధారాణి

కమీషనర్ అశ్విని తానాజీ వాఖేడేతో కలసి

వింగ్ అధికారులతో ఏర్పాట్ల పై సమీక్ష



## చిల్లర రాజకీయాలకు, గుండాలకు భయపడను

శిలాఫలకాలు పగలగొట్టడం, అధికారం ఉందని

పోలీస్ వాళ్ళతో అరెస్ట్ చేయించడం తగదు

నీకు కేటీఆర్‌కు పోలిక

నిండు అసెంబ్లీలోనే నల్ల జెండాను ప్రదర్శించాను

మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

8 లో

## ఇందిరమ్మ గృహ పథకంతో..

## నెరవేరనున్న పేదింటి ఇండ్ల కల

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు బొల్ల పల్లి రాములు



మొగుళ్ళ పల్లి సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ ( సూర్య ): పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాల హామీలో భాగంగా ప్రతి పేదింటికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదింటి ఇండ్ల కల నెరవేరనుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు బోల్లపల్లి రాములు అన్నారు . సోమవారం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పేదలకు ఇండ్లు రాలేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం మీద ఏదో రకంగా పేదలకు సంక్షేమం చేకూరిందన్నారు. ఇప్పటి ప్రభుత్వ హయాంలో అక్టోబర్ 15 నుంచి ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రతి గ్రామ గ్రామాన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఎలాంటి అవకతవక లేకుండా గ్రామంలో ప్రతి పేదింటికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని పేర్కొన్నారు. భూపాల్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రతి పేదింటి బిడ్డకు న్యాయం చేకూరుస్తారని ధీమా వ్యక్తం చేస్తారు.

## పరకాలలో ఒక పసికందు ప్రాణానికి ఖరీదు ..?

### పసికందు ప్రాణం విలువ వేల కట్టి సెటిల్మెంట్ చేసిన బడా నేతలు

### సెటిల్మెంట్ చేసిన బడా నేతల ఎవరి వాటా ఎంత.. ?



పరకాల రూరల్ సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్: పరకాల పట్టణ కేంద్రం లోని ప్రైవేటు పిల్లల హాస్పిటల్ లో పసికందుకు శనివారం హాస్పిటల్ వైద్యులు టీకాలు వేయడంతో వైద్యం వికటించి పసికందు మృతి చెందారని బంధువులు ఆరోపించారు. పసికందు మృతి చెందడంతో హాస్పిటల్ ముందు కుటుంబ సభ్యులు బైటాయించడంతో హాస్పిటల్ యజమాన్యం పసికందు ప్రాణానికి బడా నేతల అండదండలతో లక్ష రూపాయలు వెల కట్టి ఖరీదు చేసి సెటిల్మెంట్ చేయడం పరకాల లో విస్తృత చర్చకు దారి తీస్తుంది. ఒక పసికందు ప్రాణానికి బడా నేతల అండదండలతో ఖరీదు చేసి ప్రాణం విలువ కట్టడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా పరకాల పట్టణ కేంద్రంలో వైద్యం వికటించి పెద్దవారు పసి పిల్లలు ఎంతోమంది మృతి చెందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. మృతి చెందిన వారి ప్రాణానికి ఖరీదు కడుతూ బడా నేతల అండదండలతో సెటిల్మెంట్ చేస్తూ ప్రాణాలు తీస్తున్న వైద్యులను ప్రోత్సహిస్తూ ఎలాంటి కేసులు కాకుండా ఆసుపత్రులపై చర్యలు చేపట్టకుండా బడా నేతలు అండగా ఉంటూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, నిర్లక్ష్యంగా ప్రజల ప్రాణాలు తీస్తున్న ఆసుపత్రులపై వైద్యులపై అధికారుల సైతం చర్యలు చేపట్టాలని పలువురు మండిపడుతున్నారు. పరకాల పట్టణ కేంద్రంలో ఇన్ని సంఘటనలు జరిగిన ఏనాడు జిల్లా అధికారులు చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు అని ఎవరి వాటా వారికి ముడుపులు ముడితే ఎవరు ఆసుపత్రి వైపు చూసే వారే ఉండరు అంటూ పలువురు పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




# డంపింగ్ యార్డ్ కోరల్లో మహానగరం



వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్30 సూర్య:వరంగల్ మహా నగరంలో జనావాసాలతో విస్తరిస్తున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ మాత్రం చెత్త డంపింగ్ చేయడంలో శాశ్వత పరిష్కారం చూపలేక పోతోంది. ప్రజల ప్రాణాలు ఆరోగ్యం కాపాడే విషయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రతినిధులు వైఫల్యం చెందుతున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారుల తీరును చూసి త్రీ నగర ప్రజలు మండి పడుతున్నారు. త్రీ నగరంలో నివసిస్తున్న నివాస ప్రాంతాల చుట్టు చెత్తను డంపింగ్ చేయడం వలన ప్రజల ఆరోగ్యాన్ని ఆవహిస్తూ ప్రజల ప్రాణాలతో గ్రేటర్ చేలగాటం ఆడుతుందని నగర ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

### కబ్జాదారుల చేతుల్లో ప్రభుత్వ భూములు

వరంగల్ నగరం లో 170 పైగ చెరువులు, కుంటలు ఉండగా దాదాపు వెయ్యిల ఏకరాల ప్రభుత్వ భూములు చెరువు శిఖం భూములు కబ్జాదారులు కబ్జాలు చేసి కోట్లు సంపాదించుకుంటే, నగర ప్రజలు మాత్రం నగరం చుట్టు ఉన్న నివాస ప్రాంతాల దగ్గరలో బల్దియా డంపింగ్ చేస్తున్న చెత్త చెదారంతో ఆనారోగ్య పాలై అప్పుల పాలౌతున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

### డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం ఏది

రోజురోజుకు వరంగల్ నగరం విస్తరిస్తున్న డంపింగ్ యార్డ్ విషయంలో శాశ్వత పరిష్కారం చూపడంలో గ్రేటర్ వరంగల్ విఫలం చెందిందని నగర వాసులు ఆరోపిస్తున్నారు. అలాగే విపరీతమైన వర్షాలు కురువడంతో నాలాలకు చెందిన నీరు, డంపింగ్ యార్డ్ ల నుండి చెత్త చెదారం నివాస గృహాలకు వచ్చి చేరుతుందని ప్రతి సారి నగర వాసులు తెలియపర్చిన గ్రేటర్ వారు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే నగరంలో పలు కాలనీల ప్రజలు అనారోగ్యం, భారిన పడుతున్నారని సామాన్య ప్రజాలకు తీరని భారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారులు ప్రజాప్రతినిధుల తీరుపై ప్రజల మండిపాటు

నగరంలోని చెత్త చెదారం అంత నివాస ప్రాంతాల దగ్గరలో డంపింగ్ చేయడం వలన కంపు వాసన భరించలేక పోతున్న మని ప్రజలు ఎంత మొత్తుకున్న వాటిని దూర ప్రాంతాలకు చేర్చాల్సింది పోయి మహానగర పాలక సంస్థ డంపింగ్ యార్డ్ లకు నిప్పు పెట్టి పొగను, బూడిదను ఇండ్లలోకి వచ్చేటట్టు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాని వలన ఆరోగ్య వంతమైన జీవితాలు పాడౌతున్నాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైన మహానగర పాలక సంస్థ డంపింగ్ యార్డ్ కోరల్లో నుండి త్రీ నగర ప్రజల ప్రాణాలు కాపాడుతారా! లేక ఆనారోగ్య పాలు చేసి బలి కొంటారో అని నగర ప్రజలు అంటున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 30 , మెజర్ న్యూస్: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణ వేణి, డిఆర్డిఓ కౌసల్యా దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డిలు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 103 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ శాఖ కి సంబంధించి భూ సంబంధిత సమస్యల పై 53 దరఖాస్తులు , జిల్లా విద్యా శాఖ,జి డబ్ల్యూ ఎం సికి 6 చొప్పున దరఖాస్తులు రాగా, వ్యవసాయ శాఖ 5 వచ్చాయని,మిగతావి వివిధ శాఖలకు సంబంధించి అనేక సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయని వచ్చిన దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబ సమస్యలు తదితర సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయని, వాటిని వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించి ప్రజలకు ప్రభుత్వం పై నమ్మకం కలిగించేలా వివిధ శాఖల అధికారులు నిబద్దతతో పని చేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# మీ సేవలు నేటితరం వారికి స్ఫూర్తిదాయకం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్: ఎన్నో త్యాగాలు, కష్టనష్టాలను అధిగమించి విజయవంతంగా విధులు నిర్వహించిన మీరు నేటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకం అవుతారని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు తెలిపారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి సొమవారం పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని పదవీవిరమణ పొందుతున్న ఎస్.ఐలు సయ్యద్ యూసుఫ్, కుమారస్వామిలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పని చేయడమే కాకుండా క్లిష్ట సమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతి యుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని అన్నారు. ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమములో అదనపు డీసీపీ లు రవి, సంజీవ్, సురేష్కుమార్, ఏసీపీ సురేంద్ర,ఆర్.ఐలు ఆర్.ఎస్.ఐలు పదవీవిరమణ పోందిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



గీసుగొండ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని రాంపురం గ్రామంలో ఇటీవల మరణించిన నాంపల్లి ఉపేంద్ర కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు,ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరగోని రాజు కుమార్ బాధిత కుటుంబానికి అందచేశారు.కార్యక్రమంలో మాదాసి రాంబాబు,మాజీ సర్పంచ్ బేతినేని నర్సింహారావు, పి ఏ సి ఎస్ చైర్మెన్ రడం శ్రీధర్,వరిగల రాజు,పోశాల మల్లేష్,దుడ్డె శ్రీనివాస్ గాజర్ల రవి,రడం కనకరాజు,పసుల శ్యామ్,పసుల రాజు,తదితరులు పాల్గొన్నారు.2

## సామాన్యుడికలనెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్

### తిరిగి షురూ కాబోతున్న ఇందిరమ్మ ఇండ్లు



నెల్లికుదురు సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్(సూర్య) : ఎన్ని ప్రభుత్వాలు మారినాదొరల రాజ్యాలు నడిచాయికానీ సామాన్యుడికి ఎటువంటి న్యాయం జరగలేదని, సామాన్యుడు కల నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వంమాత్రమేనని డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు. సోమవారం సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగారేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండిరైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని,18 వేల కోట్ల రుణమాఫీ చేసినఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఇప్పటికేచాలావరకు హామీలను నెరవేర్చిందని అన్నారు. అర్హులైన అందరికీరుణమాఫీ చేసే బాధ్యతరాష్ట్రప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలోభాగంగా ఫ్రీ బస్సు,500కే గ్యాస్,రెండు లక్షలరుణ మాఫీ చేయడం జరిగిందనిఅన్నారు.నిరుపేదలు కలలు కంటున్నా సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లను త్వరలోఅమలు చేయబోతున్నారనిఅర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా అందుతాయని అన్నారు.ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం పైపూర్తి విశ్వాసంతో ఉన్నారని అన్నారు.

## క్రికెట్ క్రీడాకారుడు దండు తిరుపతి మృతి తీరనిలోటు

### మొగుళ్ళ పల్లి మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి



మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య ): మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు దండు తిరుపతి మృతి తీరని లోటు అని మొగుళ్ల పల్లి మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి అన్నారు . సోమవారం దండు తిరుపతి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తిరుపతి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెక్క శ్రీధర్, శనిగరపు శ్రీనివాస్, బండారి రామస్వామి, ఎరబాటి మహేందర్, అరికాంతపు అన్నారెడ్డి, బండారి బిక్షపతి, దేవునూరి కుమారస్వామి, గుడిమల్ల రమేష్,కార్తీక్ మంగళపల్లి సాంబయ్య,తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి

# ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి



శాయంపేట, సెప్టెంబర్ 30,( సూర్య న్యూస్ ) : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అధికారం చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి కార్యకర్తలను కోరారు. సోమవారం మండలంలోని వసంతపూర్ గంగిరేణి గూడెం సూర్య నాయక్ తండా గ్రామాల్లో కార్యకర్తలతో పర్యటించిన ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బిఆరెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు ఐకమత్యంతో పని చేయాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని కోరారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో మండలంలోని అన్ని స్థానాలను గెలిపించుకో వాలనే ఉద్దేశంతో ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. శాయంపేట మండలంలో బిఆర్ఎస్ జెండా ఎగరేసి సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లత లక్ష్మారెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ ఆదిరెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఘంటా శ్యామసుందర్ రెడ్డి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి నందం,మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు మేకల శ్రీను, మాజీ ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, గజ్జల రాజు, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, నాయకులు మారేపల్లి మోహన్,మేకల వెంకన్న,కరుణ్ బాబు, మారపల్లి ప్రభాకర్, శంకర్, ఇటుకల పాపారావు,రవీందర్ రెడ్డి,రమేష్,బెజ్జంకి లింగమూర్తి, కోటి లింగాచారి, నాలికరాజు, వైనాల బిక్షపతి, మొండయ్య, లావుడ్య రవీందర్,మాలోతు భాస్కర్, బుఖ్యా భాస్కర్, తిరుపతి, అమిత్, ధన్ సింగ్, కృష్ణ రాజు, బాలు నాయక్,సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వర్ధన్నపేటలో మాదిగ

## జేఏసి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

వర్ధన్నపేట.సెప్టెంబర్30(మేజర్ న్యూస్ సూర్య);వర్ధన్నపేట పట్టణంలో ఎస్సీ వర్గీకరణ అంశంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు రాజీనామా చేయాలని మాదిగ జేఏసీ, వివిధ పార్టీల, సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు అనంతరం ఎస్సీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన నేతలు ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన లైబ్రరీయన్ కి ఘన సన్మానం



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలో నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలైబ్రరీయన్ డి రాజశేఖరం లైబ్రరీ సైన్స్ లో ద్రవిడ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ ఎం అంజయ్య ఆధ్వర్యంలో 'సర్వే ఆన్ కలెక్షన్ డెవలప్మెంట్ ఆఫ్ న్యాక్ అక్రిడేటెడ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లైబ్రరీస్ అఫ్లియేటెడ్ టు కాకతీయ యూనివర్సిటీ వరంగల్ తెలంగాణ స్టేట్' అనే అంశం మీద పరిశోధన చేయడం జరిగింది. అందుకుగాను ద్రవిడ విశ్వవిద్యాలయం వీరికి డాక్టరేట్ ను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు, ఐ క్యూ ఎ సి కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్, అధ్యాపకులు బి శ్రీనివాస్, డాక్టర్ వి సాంబశివరావు, డాక్టర్ మసూద్ అహ్మద్, డాక్టర్ ఏ.అన్నపూర్ణ, డాక్టర్ బి యం.వినోద్ కుమార్, డి రాజశేఖర్, డాక్టర్ బి హాతిరామ్, డాక్టర్ ఖాసీంషా, యం.సుమన్, యం వీరు, డాక్టర్ కే సుమలత, డాక్టర్ ఎన్ ప్రభావతి దేవి, డాక్టర్ పి ఉపేందర్, వి నాగరాజు, ఓ ఉదయ్ కుమార్, ఆర్ పూజిత,బి వంశీ, డి ఎస్ రామన్న, విద్యార్థిని విద్యార్థులు హాజరైఘనంగా సన్మానించారు.

# అంబేద్కర్ సేవలు యావత్ ప్రజానీకం మరువలేనిది

### అంబేద్కర్ యువజన సంఘం మొగుళ్ళపల్లి

### మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్

మొగుళ్ల పల్లి సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్( సూర్య): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు యావత్ ప్రజానికం మరువలేని అని అంబేద్కర్ యువజన సంఘం మొగుళ్ల పల్లి మండల శాఖ అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భవించి 48 సంవత్సరాలు పూర్తి చేసుకుని 49 వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ,పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ రచయిత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలతో పాటు మహనీయుల సిద్ధాంతాలను లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. దళితులైన ఎస్సీ ఎస్టీ మైనారిటీల కులాల వారు సంఘటితంగా ఏకం కావాలన్నారు.

అలాగే 1976లో అంబేద్కర్ సంఘం ఏర్పడిందని , నేటి వరకు 48 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని తెలిపారు..బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి రాజ్యాధికారం చేపట్టాలని కోరారు. నిమ్న జాతి అభివృద్ధి చెందుటకు ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాయకుంటే మన బతుకులు దారుణంగా ఉండేవని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారతదేశ ప్రజలపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు రేణుకుంట్లచందర్, మండల నాయకులు బండారి రామస్వామి, నేర్పటి శ్రీనివాస్, శనిగరపు రామస్వామి,, , మొగుళ్ళపల్లి గ్రామ శాఖ కోశాధికారి బండారి కుమార్, మొగుళ్ళపల్లి గ్రామ ఉపాధ్యక్షులు బండారి సదా రాజు ,గోనెల రమేష్, గొల్లపల్లి శ్రీనివాస్, వీరస్వామి, బొచ్చు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్ళకు రూ.5 వేల తో పూజా సామాగ్రి వితరణ



గణపురం సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు పరశురాంపల్లి ఓసి త్రీ గనిలో కాంట్రాక్టు కార్మికునిగా పనిచేస్తున్న కర్రీ వాసు, అరుణ దంపతులు వారి కుమార్తె యోగిత జన్మదినం సందర్భంగా రూ.5 వేల తో సోమవారం పూజా సామాగ్రిని అందజేశారు. మొదట ఆలయంలో స్వామివారికి వాసు, అరుణ దంపతులు రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. కోటగుళ్ళకు పూజా సామాగ్రిని అందజేసిన వాసు అరుణ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు




కేసముద్రం,సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు తీరొక్క పూలతో తయారుచేసిన బతుకమ్మలను కళాశాల ఆవరణలో ఓ చోట పెట్టి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ పాటలు పాడుతూ కోలాటం వేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు పాల్గొని బతుకమ్మ ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, శ్రీనివాస్, మైసయ్య, ప్రవీణ్, రాజు, మున్ని, జూనియర్ కళాశాల అధ్యాపకులు, అధ్యపకేతర బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్లాయగూడెంకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

### ఎల్లాయగూడెం మాజీ ఎంపిటిసి భూక్య రమాబాయి మైబుసింగ్ రాథోడ్



చెన్నారావుపేట సెప్టెంబర్ 30 (సూర్య మేజర్ న్యూస్): ఉమ్మడి ఎల్లాయిగూడెం గ్రామ ప్రజల ప్రయాణ సౌకర్యార్థం కొరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని సంబంధిత ఆర్టీసీ డిపో అధికారులకు వినతి పత్రాన్ని సోమవారం అందించారు.నర్సంపేట నుండి వయా జల్లి ఎల్లాయగూడెం, చెరువుకొమ్ము తండ, 16 చింతల తండ, బోడ మాణిక్యం తండ గ్రామాల ప్రజలు, చదువుకొనే విద్యార్థులు రవాణా సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున వెంటనే ఆర్టీసీ బస్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మోహన్ నాయక్, సుక్య నాయక్, శ్రీను నాయక్, పాల్గొన్నారు.



## స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డు గ్రహీత అబ్బు సతీష్

కన్నాయిగూడెం, సెప్టెంబర్30(మేజర్ న్యూస్ సూర్య): హైదరాబాద్ కోఠిలోని తెలంగాణ సరస్వతి పరిషత్ తెలుగు పండిత్ శిక్షణ కళాశాలలో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీఓ ఆధ్వర్యంలో ముప్పనపల్లి సహాయ నిధి చేస్తున్నా సేవా కార్యక్రమాలు గుర్తించిభారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డు స్ఫూర్తి సొసైటీ ఇండియా ఎన్జీఓ డాక్టర్ ఆకుల రమేష్ మరియు ప్రముఖుల చేతుల మీదుగా అబ్బు సతీష్ కు ఇవ్వడం జరిగింది.ఈ అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని మరియు సేవా కార్యమాలపై ఎక్కువ బాధ్యత పెరిగిందని అబ్బు సతీష్ తెలిపారు. అలాగే ముప్పనపల్లి సహాయ నిధి చేస్తున్నా కార్యక్రమాలు నిరుపేద కుటుంబాల హాస్పిటల్ చికిత్స కోసం మరియు పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం రక్త ధాన కార్యక్రమాలు నిర్వహించడం 14 నెలలు గా 60మంది కుటుంబాలకు 9లక్షల50వేల రూపాయలు నిరుపేద కుటుంబాలకు సహాయ నిధి దాతల సహాయంతో ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## సుధాశ్రీ ఆరట్స్ రేడియం అండ్ గిఫ్ట్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం



స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో కనకం సుధాకర్ శారద ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుధాశ్రీఆరట్స్ రేడియం అండ్ గిఫ్ట్ షాపును స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫాదర్ ఆగస్టియన్, థామస్ కిరణ్,జోసయ్యలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జులు కుంట్ల శిరీష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు, ముని గెల రాజు,జిల్లా నాయకులు అంబటి కిషన్ రాజు, చింత జాకోబ్ ,చాడా రాజ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్,సంపత్ రాజ్ పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి డాక్టర్ యమున




మంగపేట, సెప్టెంబర్ 30, సూర్య(మేజర్ న్యూస్):పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని చుంచుపల్లి పిహెచ్ సి డాక్టర్ యమునా అన్నారు. సోమవారం చుంచుపల్లి పిహెచ్ సి పరిధిలోని మల్లూరు అంగన్వాడి సెంటర్లో పోషక లోపాలు (బరువు తక్కువ, ఆరోగ్య సమస్యలు) ఉన్న పిల్లలను స్క్రీనింగ్ చేశారు. అనంతరం పిల్లలకు పోషక లోపాలు రాకుండా ఉండడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. పిల్లలకు వచ్చే ఆహారాన్ని సకాలంలో ఇవ్వాలని అదేవిధంగా వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని అంగన్వాడీ టీచర్లకు వివరించారు. కార్యక్రమంలో పిహెచ్ ఎన్ శైలజ , ఏఎన్ ఎం సీతమ్మ , అంగన్వాడి టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



## బిసి వెల్ఫేర్ స్కూల్ ని ఆకస్మిత తనిఖీ చేసిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్(సూర్య):మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కాలేజ్ గుమ్మడూర్ పత్తిపాక రోడ్ మంగళ్ కాలనీ యూపీఎస్సీ మహబూబాబాద్ ను సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ వంటశాలను మరియు డైనింగ్ హాల్ పరిశీలించి పరిశుభ్రత పాటించాలని తెలిపినారు అలాగే వంటగదిని శుభ్రపరచుకోవాలని ఈగలు వాలకుండా చూడాలని శుభ్రమైన వేడి ఆహార పదార్థాలను పిల్లలకు అందించాలని బాగా ఉడికించి పెట్టాలని అలాగే నాణ్యత ఉన్న కూరగాయలను ఉపయోగించాలని కోరినారు అలాగే డ్రైనేజీ పరిశీలించి శుభ్రపరచుకోవాలని మరియు మూ త్రశాలలను మరియు మరుగుదొడ్ల ను ఎప్పటికప్పటికీ క్లీన్ చేయించాలని తెలపడం జరిగింది అలాగే వంట వండే వారికి చేతి వేళ్లకు గోర్లు తీసుకోవాలని శుభ్రంగా ఉండి వంట వండాలని తల వెంట్రుకలు పడకుండా చూసుకోవాలని తెలిపినారు అలాగే స్టోర్ రూమ్ ను పరిశీలించి వస్తువులన్నీ శుభ్రంగా పెట్టాలని ఏమైనా పురుగులు పట్టకుండా చీమలు పట్టకుండా చూసుకోవాలని అన్ని సర్కులను సెల్ఫులలో పెట్టాలని ఏ వస్తువు పాడవకుండా చూసుకోవాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో డిపిఎం ఓ వాలియా కళాశాల ప్రిన్సిపల్ రాజేష్ స్టాఫ్ నర్స్ శృతి మరియు హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలి

### జిల్లా మానిటరింగ్ అధికారి శ్రీనివాస్



స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్ 30,మేజర్ న్యూస్(సూర్య):అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి,ఇప్పగూడెం గ్రామాల్లోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలో ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను సోమవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంకా పూర్తికాని పనులను త్వరితగతిన పూర్తిచేసుకుని దసరా పండుగ సెలవుల లోపు అన్ని పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. అలాగే పూర్తయిన పనులకు ఎంబి రికార్డులను తయారు చేసుకొని సంబంధిత అధికారులకు అందజేస్తే డబ్బులు త్వరగా అందుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా మండల పరిధిలో నిర్వహిస్తున్న ఎన్ఏఎస్ నమూనా పరీక్షలను ఇప్పగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో పరిశీలించి విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విసరగండ్ల సంపత్, ఇప్పగూడెం ప్రధాన ఉపాధ్యాయులు రఘుజి, మల్లారెడ్డి ఉపాధ్యాయులు అజయ్ కుమార్ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

### హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్

హనుమకొండ సూర్య ప్రతినిధి ,సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)వై. వి. గణేష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ పై వివిధ శాఖల అధికారులతో కూడిన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, విద్య, ఎక్సైజ్, నార్కోటిక్స్, రైల్వే, జీఆర్పీ , తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గత నెల రోజులుగా మత్తు పదార్థాల నియంత్రణ కు తీసుకున్న చర్యలు, తీసుకోబోతున్న చర్యలపై ఆయా శాఖల అధికారులు వివరించారు. అనంతరం డిఆర్ఓ వై.వి. గణేష్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నియంత్రణకు వాటి మూలాలను తెలుసుకొని పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు ఏర్పాటు చేసిన కమిటీ సమావేశమై మత్తు పదార్థాలు నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి ఎస్. కె. సలీమా, డిఎంహెచ్వో డాక్టర్ లలితా దేవి, డిఐఈవో గోపాల్, పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, నార్కోటిక్స్ డిఎస్పి సైదులు, కాజీపేట ఏసీపీ తిరుమల్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డాక్టర్ రవి కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మహిళల ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం



### సంవత్సరానికోసారి స్క్రీనింగ్ చేయించుకోవాలి

### బాల్య వివాహాల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి

### ఆరు నెలల వరకు పిల్లలకు తల్లి పాలు పట్టించాలి

### ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్ 30,మేజర్ న్యూస్(సూర్య): మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.పోషణ అభియాన్ లో భాగంగా సీడీపీవో ఫ్లోరెన్స్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని మా గార్డెన్ లో సోమవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి పోషణ మాసం ముగింపు కార్యక్రమంలో ఎంపీ,ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూప్రతీ సంవత్సరం సెప్టెంబర్ నెలలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా పోషణ, పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అభినదనీయమని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని పనులు సమర్థవంతంగా చేసుకోగలమని అన్నారు. మహిళల్లో రొమ్ము క్యాన్సర్, గర్భశాయ క్యాన్సర్ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని, ఇలాంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించాలని లేకపోతే ప్రణాంతకం అయి ప్రాణాలకే ముప్పు వస్తుందని హెచ్చరించారు. మహిళలు ఎలాంటి భయందోళనలు లేకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణీస్త్రీలు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా ఉండాలని అన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూమహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం మరియు పోషకాహార లోపాలపై అవగహన కల్పించారు. పౌష్టిక ఆహారలోపం వల్ల రక్త హీనత, జనన శిశువు బరువు తగ్గుదల మొదలగు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయని చెప్పారు.గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఎలాంటి పోషకాహర లోపం లేకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలని, ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే బిడ్డకు ఆహారంగా ఇవ్వాలని, తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో దోహద పడతాయన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టిక ఆహార పదార్థాలను సమయానికి అందజేయాలని అంగన్వాడీ టీచర్లకు, హెల్త్ వర్కర్లకు సూచించారు. పోషకార లోపాలను అదిగమించడానికి అంగన్వాడీ హెల్త్ వర్కర్లు మహిళలలో అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు.అనంతరం పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు.ఎంపీ,ఎమ్మెల్యేలు పిల్లలకు అన్న ప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న,ఏసీపీ భీమ్ శర్మ, తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ విజయశ్రీ,సీహెచ్ సీ సూపరిండెంట్ సంధ్యా,ఏపీఎం కుమారస్వామి, మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు, మాజీ మార్కెట్ ఛైర్మెన్ గుజ్జరి రాజు,మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు,యాకయ్య,జిల్లా నాయకులు అంబటి కిషన్ రాజు, తెల్లాకుల రామకృష్ణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ వర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

### ఏకశిలా హై స్కూల్లో వరంగల్ షీ టిమ్ అవగాహన సదస్సు

### షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి. సూర్యనారాయణ

వరంగల్ క్రైమ్ సెప్టెంబర్ 30 సూర్య న్యూస్: నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి. సూర్యనారాయణ అన్నారు. సోమవారం ఏకాశిల డిజి హై స్కూల్ కాశీబుగ్గలో దాదాపు 300 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్ గుడ్ టచ్ బ్యాడ్ టచ్, టీ–సేఫ్ ఆప్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై, టీ–సేఫ్ అప్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి పిర్యాదు చేయాలని అన్నోన్ నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులుకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా




ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. షీ టీమ్ మొబైల్ నంబర్స్ సి. పి. వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్. ఐ. వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని భరోసా కల్పించారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకాశిలా డిజి హై స్కూల్ డైరెక్టర్ శ్రీ బేతి కొండల్ రెడ్డి, వైస్ –ప్రిన్సిపాల్ ఏ.లవకుమార్ గారు ,టీచర్స్ కే. నరేష్, ఎం. స్వప్న లత, పి. శ్రీనివాస్, కే. సుధాకర్, వంశీకృష్ణ , ఎల్. హర్షిత, కానిస్టేబుల్ కే. వంశీకృష్ణ, ఉమెన్ కానిస్టేబుల్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 30 (మేజర్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే






పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణిలో మొత్తం.51 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణిని, సిపిఓ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన మండల విద్యాధికారి కాలేరు యాదగిరికి ఘన సన్మానం

కేసముద్రం,సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల నూతన మండల విద్యాధికారి కాలేరు యాదగిరి పాఠశాల తనిఖీ లో బాగంగా తాళ్లపూస పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం విద్యార్థులకు నిర్వహించిన నాస్ (నేషనల్ ఆచీవ్ మెంట్ సర్వే) ను పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓ యాదగిరి ని తాళ్ళపూస పల్లి హై స్కూల్ హెచ్ఎం కోట కనకయ్య,స్కూల్ స్టాఫ్ శ్రీనివాస్ ,గోపి కృష్ణ, జావేద్, భార్గవి, ఫహీం, వీరాస్వామి,పీఈటీ నసీరుద్దీన్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాళ్లపూస పల్లి జడ్పీ హైస్కూల్ హెచ్ఎం కోట కనకయ్య మాట్లాడుతూ..విద్యలో కేసముద్రం మండలమును జిల్లాలో మొదటి స్థానంలో నిలపాలని కోరారు. అనంతరం మండలం విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. తాళ్లపూసపల్లి విద్యార్థులు ఎస్ఎస్సీ వార్షిక పరీక్షలలో జిపిఏ 10/10 సాధించిన ప్రతి విద్యార్థికి రూ.1016 బహుమతిగా అందజేస్తానని ప్రకటించారు.కేసముద్రం మండలంలో విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎంఈఓ కాలేరు యాదగిరి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీ నేరెళ్ల పద్మతో పాటు పలువురు పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



కాటారం, సెప్టెంబర్ 30, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ పండుగలు మత సమరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని అన్నారు. సహజ సిద్ధంగా దొరికే రంగు రంగుల పూలతో బతుకమ్మను నిర్వహిస్తారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మను పండుగను ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ఈ బతుకమ్మ అద్దం పడుతుందని అన్నారు. విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు నిర్వహించారు. చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రిన్సిపాల్ కు, ఉపాధ్యాయులకు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ, సరిత, అరుణ, నళినీ, కవిత, శిరీష, లక్ష్మి, మణిమల, రాజమణి పాల్గొన్నారు.



## గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

ఏటూరునాగారం,సెప్టెంబర్30( మేజర్ న్యూస్ సూర్య ): గర్భిణీలు బాలింతలు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తహీనతను నిర్మూలించవచ్చని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆఫ్రిన్, డాక్టర్ సుమలత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని, అకులవారిఘణపురం మూడవ సబ్ సెంటర్లో బరువు తగ్గ ఎత్తు ఎత్తుకు దగ్గ బరువు లేని పిల్లలకు బాలామృతం ప్లస్ ఇవ్వాలని సూచించారు. పోషణ పక్షం చివరి రోజులో భాగంగా అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలతో అవగాహన సదస్సు నిర్వహించారు. బరువుకు తగ్గట్టుగా ఎత్తులేని పిల్లలు , రక్తహీనతవ కలిగి ఉన్న బాలింతలు గర్భిణీలకు ప్రత్యేక పోషణ గల పదార్థాలు అందించాలన్నారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. ప్రతి శిశువును అంగన్వాడి బడిలో చేర్పించాలన్నారు. పిల్లలకు టెక్నాలజీస్ అంగన్ వాడీ బడి పునాది లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ

### రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు : ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



గీసుగొండ సెప్టెంబర్ 30 మెజర్ న్యూస్ (సూర్య): అర్హులైన ప్రతి రైతుకు దశల వారిగా రుణమాఫీ జరుగుతుందని, రైతులు ఎవరు ఆందోళన చెందొద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మండలంలోని ఉకల్ సొసైటీలో రైతు సేవా సహకార సంఘం చైర్మన్ బొమ్మల రమేష్ అధ్యక్షతన సోమవారం ఉకల్ రైతు సేవా సహకార సంఘం 40వ మహాజనసభ జరిగింది.పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రెండు లక్షల రుణమాఫీ అమలు కాలేదని,తమకు రుణమాఫీ అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు.అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ ఇవ్వాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.రుణమాఫీ కానీ రైతులకు వచ్చే పదిహేను రోజులలో రుణమాఫీ అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారితో పాటు సహకార బ్యాంక్ అధికారులకు,పాలకమండలి సభ్యులకు ఎమ్మెల్యే ఆదేశించారు. త్వరలో మరో సమావేశం నిర్వహించి ప్రతి రైతుకు రుణమాఫీ జరిగేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, డైరెక్టర్లు వీరస్వామి, రాజ్ కుమార్ ,వెంకట్రావు, కృష్ణారెడ్డి, నిమ్మ, శ్రీనివాస్ ,రజిత, లక్ష్మి ,పాపయ్య, రవి, మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణారావు,రైతులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు పుస్తకాలు పంపిణీ



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శనిగపురం నందు ఎన్ఎంఎంఎస్ రాయబోయే ఎనిమిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు దాశరధి శ్రీధర్ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, అటువంటి ఉద్దేశంతో ఈ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం 12000 చొప్పున స్కాలర్ షిప్ వస్తుందని కావున విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని పేర్కొన్నారు. అలాగే ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు విద్యాపరమైన అంశాలపై దృష్టి కేంద్రీకరించి సహకారం అందించడం జరుగుతుందని, ప్రయివేట్ పాఠశాల విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా ఉండే విధంగా కృషిచేయడం జరుగుతుందని అన్నారు. మా సొసైటీ సేవలను వినియోగించుకొని పాఠశాల స్థాయిని దాటి ఉన్నత చదువులు చదివి ప్రయోజకులై సమాజాభివృద్ధికి పాటుపడాలని విద్యార్థులను కోరారు. ఈ



కార్యక్రమంలో సంస్థ సభ్యులు, ఉపాధ్యాయుడు బొక్క వెంకట రెడ్డి, స్కూల్ హెడ్మాస్టర్ మంజుల ఉపాధ్యాయులు చాగంటి ప్రభాకర్, బి.వెంకన్న, జి.వెంకన్న, సువర్ణ, బాలు, సునీత, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

**-ప్రత్యేక అధికారులు విద్యా, వైద్యం,శానిటేషన్,లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**-వసతి గృహాల సందర్శన, తనిఖీలు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్30,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉన్న వాటిని గుర్తించి నిజమైన పేద లబ్ధిదారులకు సహాయం చేయాలని అధికారులకు సూచించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ 14, డిఆర్డిఓ 14, ఎస్టీ వెల్ఫేర్ 9, తహసిల్దార్ మరిపెడ 8, కేసముద్రం 6, డిపిఆర్ఓ 6, ఎస్సీ కార్పొరేషన్ 5, ఆర్డీవో మహబూబాబాద్, 5, పోలీస్ 4, వైద్య ఆరోగ్యశాఖ 4, ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం దరఖాస్తులు 131 అందాయని, సంబంధిత విభాగాలకు పంపడం జరిగిందని తెలిపారు.అనంతరం ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన పరిష్కారం, మండలాల ప్రత్యేక అధికారులతో విద్యా, వైద్యం, సానిటేషన్, వసతి గృహాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం సానిటేషన్, వైద్యం, విద్య వసతి గృహాల తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు తనిఖీ నిర్వహించాలన్నారు. విద్యాసంస్థలలో విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమమైన బోధనలతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రతి విభాగం ప్రజలకు పారదర్శకంగా వేగంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మద, డిఆర్డిఓ మదన్మోహన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, డి డబ్ల్యు ఓ వరలక్ష్మి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తుడుండెబ్బ ఆధ్వర్యంలో ఐటీడీఏ వద్ద

# ఉద్యోగుల సంఘాల ధర్నా




## భారీగా మోహరించిన పోలీసులు

ఏటూరునాగారం, సెప్టెంబర్30( మేజర్ న్యూస్ సూర్య): ఏటూరునాగారం మండల కేంద్రం లో ఐటీడీఏ వద్ద సోమవారం తుడుండెబ్బ ఆధ్వర్యంలో ఉద్యోగుల సంఘాలు ధర్నా చేపట్టాయి.వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున చేరుకొని ఇట్టి కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించి కార్యక్రమం సజావుగా జరిగేలా దగ్గర ఉండి ఐటీడీఏ లోపలికి సంఘాల నాయకులు చొచ్చుకొని వచ్చి వ్యతిరేక నినాదాలు చేయకుండా నిలువరించగలిగారు. ఉద్యోగుల సంఘాల నాయకులు మీడియా తో మాట్లాడుతూ విద్యా హక్కుల చట్టం అమలు చేయాలని,ఆశ్రమ పాఠశాల అభివృద్ధి చేయాలని ,ప్రతి గూడెంలో పాఠశాలలు నడవాలని ,ప్రతి పాఠశాల లో ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాలని, ప్రతి పాఠశాల లో ఏ ఎన్ ఎం ని నియమించాలని ,సీఆర్ టి ల నోటిఫికేషన్ విడుదల చేసి రెగ్యులరైజ్ చేయాలని,ట్రైబల్ స్పెషల్ డీఎస్సి ప్రకటన చేయాలని,ఉపాధ్యాయుల,ఉద్యోగుల ప్రమోషన్, బదిలీల సమస్యలు పరిష్కారం చేయాలని ,కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కాొంటిజెంట్ ఉద్యోగుల ను రెగ్యులరైజ్ చేయాలని,పెండింగులో వున్న అన్నీ సమస్యలు పరిష్కారం చేయాలని ఇంతే కాకుండా 29 శాఖలను బలోపేతం చేయాలని ఈ సందర్భం



గా అన్నారు.అనంతరం ఐటీడీఏ సమావేశ మందిరంలోకి పీవో చిత్ర మిశ్ర రాగానే డిమాండ్లతో కూడిన పత్రాన్ని ఉద్యోగ సంఘాల నాయకులు అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో పలు మండలాల వివిధ గ్రామాల నుండి వచ్చిన తుడుండెబ్బ ఉద్యోగ సంఘాల నాయకులు మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ అనుముల శ్రీనివాస్ ఎసై ఎస్కె తాజోద్దీన్ ఆధ్వర్యంలో వివిధ మండలాల ఎసై లతో,సివిల్ సీఆర్పీఎఫ్ బలగాలను మోహరించారు.



# ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ .సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి తగు చర్యలు నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు ఎండార్స్మెంట్ చేసిన, దరఖాస్తులు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు తమ సమస్యలను నేరుగా చెప్పుకునే వేదికగా ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని,ప్రతి ఒక్క దరఖాస్తుపై త్వరితగతిన స్పందించి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రతిశాఖలో ప్రజావాణి దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి నోడల్ అధికారిని నియమించి జాప్యం లేకుండా ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. .ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఈ సంబరాలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పంచాయతి రాజ్ అధికారులను ఆదేశించారు.అక్టోబర్ 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ సంబరాలు, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలలో భాగంగా అక్టోబర్ 2వ తేదీన ప్రత్యేక గ్రామసభలు నిర్వహణ తదితర అంశాలపై సోమవారం అన్ని మండలాల ఎంపిడివోలు,ఎంపీవోలు, గ్రామ పంచాయతి కార్యదర్శులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రతి మండలంలో బతుకమ్మ సంబరాలను విజయవంతంగా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా 2వ తేదీ ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించాలని ఆదేశించారు. అక్టోబర్ 2వ తేదీన పారిశుధ్య కార్మికులకు సన్మానాలు చేయాలని అన్నారు. మహిళా శక్తి కాంటీన్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ అవినాష్, అన్ని మండలాల ఎంపిడివోలు, ఎంపివోలు, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర రాజకీయాలకు, గుండాలకు భయపడను



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ :చిల్లర రాజకీయాలకు, గుండాలకు భయపడనని నా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి గుండాల దాడిని ఎన్నడూ చూడలేదని మాజీ చీఫ్ విప్ దాస్యం విన య్ భాస్కర్ అన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ శిలాఫలాఖలు పగలగొట్టడం, అధికారం ఉందని పోలీస్ వాళ్ల తో అరెస్ట్ చేపించడం తగదన్నారు. నీకు కేటీఆర్‌కు పోలికా అన్నారు. ఉద్యమకారులను విమర్శించడం సిగ్గు చేటు అన్నారు. తమిళనా డులో బీసిల రాజ్యా. దికారం, బీసీల కోసం అమలు అవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ఎలా అమలు అవుతు న్నాయని పార్టీ తరుపున అధ్యాయనం చేయడానికి వెళ్లినట్లు తెలిపారు. కానీ నాయిని 8 నెలల్లోనే అమెరికా, ఆస్ట్రేలియా నాలుగు సార్లు ఢిల్లీకి పోయిన నాయిని దోచుకున్న పైసలు దాచుకో వడానికే పోయావా లేక ప్రభుత్వం తరుపున పోయావా అని ఏనాడైనా ఎందుకు పోయావని అడిగామా అన్నారు. నాయిని రాజేందర్ రెడ్డి గుడిసె వాసులు వస్తే పట్టించుకోలేదని చెప్పారు. అభివృద్ధి చేసి చూపు నిధలు తీసుక రా ఐటి కంపెనీలు తీసుక రా అని సవాల్ చేశారు. నా దమ్ము ఏంటో తెలంగాణ సమాజానికి తెలుసు అని తెలంగాణ కోసం రాజీనామా చేసినట్లు చెప్పారు. నాయిని చిల్లర రాజకీయాలకు , గుండాలకు భయపడనని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పై పోరాడుతా వ్యక్తిగత విమర్శలు వద్దన్నారు. నా పై విమర్శలు చేసే వారి విజ్ఞతకే వొదిలేస్తున్నానని తెలిపారు. రెచ్చగొట్టే చర్యలు వద్దని కవ్వింపు చర్యలకు భయపడమన్నారు. కాంగ్రెస్ 420 హామీలు అమలు చేసే వరకు కొట్లాడతామని పెద్దమ్మ గడ్డ వారికి నీ మద్దతు తో పాటు 48 గంటల్లో ప్రవారీ కట్టించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి



### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అర్బన్, సెప్టెంబర్ 30 ,మెజర్ న్యూస్: అధికారులందరూ ఎటువంటి పొరపాట్లు జరగకుండా అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ లోని అన్ని శాఖల వారీగా బయోమెట్రిక్ అటెండెన్స్ కోసం పూర్తి వివరాల నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు. అధికారు లందరూ ఫీల్ లెవెల్ సందర్శన తప్పనిసరిగా చేయాలని, పాఠశాలలు, అంగన్వాడీలు, ఆసుపత్రులను పర్యవేక్షించాలని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఫీల్ విజిట్ నివేదికను ప్రతి నెల 5వ తేది వరకు సీపీఓ ద్వారా సమర్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పైలట్ ప్రాజెక్టు కింద డిజిటల్ హెల్త్ కార్డుల సర్వే కోసం మూడు నియోజకవర్గాల వారీగా రెండు, ఒకటి గ్రామాలను, వార్డులను ఎంపిక చేస్తామని, అందుకు తగిన చర్యలు ప్రణాళికాబద్ధంగా రూపొందించు కోవాలన్నారు. సర్వే కొరకు నోడల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓలు, మండల, గ్రామ పత్యేక అధికారులను నియమిస్తామని సూచించారు. దసరా తరువాత ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు మొదలవుతున్నందున ముందుగానే అందుకు తగ్గట్లు అన్ని చర్యలు చేపట్టాలని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ – ఆఫీసు మేనేజ్మెంట్ పై అన్ని శాఖల వారీగా డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు, జూనియర్ అసిస్టెంట్ లకు ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు. ఎవరైనా చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరమైన, శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జెడ్పీ సీఈఓ సరిత, డీఆర్డీఓ వసంత, సీపీఓ ఎల్. శ్రీనివాస్, డీఈఓ రాము, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 30, మెజర్ న్యూస్: సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం జిడబ్ల్యూ ఎంసీ కౌన్సిల్ హాల్ లోసద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను పురస్కరించుకొని బల్దియా వ్యాప్తం గా 66 డివిజన్ లలో చేయాల్సిన ఏర్పాట్ల పై సంబంధిత విభాగాల అధికారులతో జరిగిన సమావేశంలో కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలసి మేయర్పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. బల్దియా ఆధ్వర్యంలో ఇటీవల గణేష్ నిమజ్జనాన్ని విజయవంతంగా నిర్వహించడంపై, అదేవిధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వరదలలో క్షేత్ర స్థాయిలో సమిష్టిగా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి మేయర్ అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో దసరా, బతుకమ్మ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటారని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బల్దియా వ్యాప్తంగా బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని,ఆయా పనులు వేగవంతంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు. బతుకమ్మల నిమజ్జనం నిమిత్తం బల్దియా పరిధిలోని చిన్న వడ్డేపల్లి, కట్ట మల్లన్న , ఉర్సు గుట్ట రంగ లీలా మైదానం, తోట మైదానం, శివనగర్ గ్రౌండ్, రంగసాయిపేట, ఖిలా వరంగల్, బేస్తం చెరువు, మామునూరు పెద్ద చెరువు, బంధం చెరువు, భద్రకాళి దేవాలయం, వేయి స్తంభాల గుడి దేవాలయం, మెట్టుగుట్ట, పద్మాక్షి టెంపుల్, మడికొండ చెరువు, తదితర చెరువులలో గుర్రపు డెక్క తొలగింపు అక్టోబర్ 4వ తేదీ లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ బల్దియా ఆధ్వర్యంలో ఎలాంటి లోటు పాట్లకు, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఎస్సీలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, ఇన్చార్జి సిపి రవీందర్, ఉప కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, శానిటేషన్ ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రచ్చ... రచ్చ

మొదటి పేజీ తరువాయి..

దరిమిల అక్కడకి కాంగ్రెస్ పార్టీ నేతలు చేరుకున్నారు. ఈ దరిమిలా ఇరు పార్టీ నేతలు నినాదాలు చేసుకోవడమే కాకుండా ఒక్కరి పై ఒకరి దాడికి సిద్ధం కావడంతో అసలు అక్కడ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పరిస్థితి చేయి దాటడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి అక్కడ గుమికూడిన వారిని చెల్లా చెదురు చేశారు. మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ అర్బన్, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్: పూర్వ ప్రాథమిక విద్య పై ప్రత్యేక దృష్టి సారించాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. సోమవారం జిల్లాలోని శామీర్ పేట్ లో గల రమాదేవి ఫంక్షన్ హాల్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెల మొత్తం పోషణ మాసంగా నిర్వహించామని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు రక్తహీనత బారిన పడకుండా ఈ పోషణ మాసాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. ప్రథమంగా ఆశాలు, ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, సీడీపీవోలు, అంగన్వాడీ టీచర్లు ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి పౌష్టికాహారం, ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి, సామ్ లో ఉన్న చిన్నారులను మూడు నెలల్లోగా మామ్ లోకి తీసుకురావాలని, మామ్ లో ఉన్న చిన్నారులను సాధారణ స్థితికి తీసుకురావాలని, ప్రతి ఒక్క సూపర్వైజర్ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, చిన్నారుల పోషణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, టీఎల్ఎం మెటీరియల్ ను చక్కగా చేపట్టినందుకు సూపర్వైజర్ లు, అంగన్వాడీ టీచర్లను అభినందించారు. అంగన్వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ విద్య గురించి పంచాయతీ కార్యదర్శుల సహాయంతో ఇంటింటికి వెళ్లి చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా వివిధ కేంద్రాల్లో న్యూట్రిషన్ గార్డెన్ ల ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. అలాగే గర్భిణీలకు సీమంత వేడుకలను నిర్వహించి, సారె సమర్పించారు. పూర్వ ప్రాథమిక విద్య ప్రణాళిక స్టాల్ ను సందర్శించి, పర్యవేక్షించారు. అదే విధంగా చిరు ధాన్యాలు, చిరు ధాన్యాలతో చేసిన వివిధ వంటకాలను రుచి చూశారు. పండ్లు, కూరగాయలు, ఆకుకూరల స్టాళ్లను పరిశీలించారు. ఆశా కార్యకర్తల దినచర్య రికార్డులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జయంతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,



డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, జెడ్పీ సీఈవో సరిత, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, చేనేత, జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి, ఇతర అధికారులు, సీడీపీవో రమాదేవి, ఏసీడీపీఓ సత్యవతి, ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, పోషణ అభియాన్, సఖీ, ఐసిపిఎస్ బృందాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు

# పిల్లలకు సరియైన పోషక ఆహారాలు అందించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్: పిల్లలకు సరియైన పోషక ఆహారాలు అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారంసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ లోని ముదిరాజ్ భవనంలో పోషణ మాసం ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదన కలెక్టర్ జి సంధ్యారాణి లు పాల్గొని పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం చేయించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లులు పిల్లలందరికీ సరైన పోషకాహారం అందించాలని, వారికి మంచి ఎదుగుదలను అందించాలని, మూడు సంవత్సరాల పిల్లలని అంగన్వాడి సెంటర్ల కి ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ కోసం పంపించాలని తెలిపారు. అంగన్వాడి సెంటర్ల ను ఆధునికరించుతున్న క్రమంలో ప్రజలు అందులో భాగస్వాములై వాటికి తోడ్పాటు ను అందిస్తూ ప్రభుత్వ పథకాలను అందుకోవాలని కోరారు. పిల్లలకి శారీరక మానసిక ఎదుగుదల ఎంతో ముఖ్యమని అవి అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు శిక్షణ తీసుకొని ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున తల్లిదండ్రులందరూ కూడా అంగన్వాడీ సెంటర్లకి తమ పిల్లల్ని పంపించాల్సిందిగా కోరారు. పోషణ మాసాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఇప్పటివరకు 39,816 వేల కార్యక్రమాలను, నాలుగు లక్షల 80 వేల మందితో 919 అంగన్వాడీ సెంటర్లలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ కార్తీక్ తెలియజేశారు. కార్యక్రమంలోస్థానిక కార్పొరేటర్లు భైర బోయిన ఉమా దామోదర్ , గుండు చందన పూర్ణచందర్ , పోశాల పద్మ స్వామి , పల్లెం పద్మా రవి ఐసిడిఎస్ ప్రాజెక్టు వరంగల్ సిడిపిఓ పి విద్య , వర్ధన్నపేట సిడిపిఓ యం.డేబోరా, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఏసిడిపిఓ హేమలత, ఖిలా వరంగల్ సెక్టార్ సూపర్వైజర్ బి కళ్యాణి , జిల్లా సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు మరియు లబ్ధిదారులు బాలింతలు, ఆరు నెలలు నిండిన పిల్లలు, మూడు సంవత్సరాలు దాటిన పిల్లలు కార్యక్రమంలో పాల్గొన్నారు.






# వేయి స్తంబాల దేవాలయంలో స్వచ్ఛతహీసేవ

### మై భారత్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా పలు కార్యక్రమాలు

సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 30 , మేజర్ న్యూస్: స్వచ్ఛతహీసేవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) ఆధ్వర్యంలో చారిత్రాత్మక పుణ్యక్షేత్రం వేయి స్తంబాల దేవాలయంలో స్వచ్ఛతహీసేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మై భారత్ జిల్లా అధికారి అన్వేష్ చింతల నాయకత్వంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని, కేంద్ర పురావస్తు శాఖ ఉమ్మడి జిల్లా అధికారి మల్లేషం ముఖ్య అతిథులుగా పాల్గొని స్వచ్ఛతహీసేవ ర్యాలీ , వేయి స్తంబాల దేవాలయంలో స్వచ్ఛ భారత్ నిర్వహించడంతో పాటుగా, పరిశుభ్రత గురించి భక్తులకు అవగాహన కల్పించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ , కార్యక్రమ కోఆర్డినేటర్ ఎం.రాము ఆధ్వర్యంలో సుమతిరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేవాలయ ప్రాంగణంలోని వివిధ చోట్ల స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి చెత్తను శుభ్రం చేశారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా స్వచ్ఛతహీసేవ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు మై భారత్ యొక్క నూతన పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా అధికారి అన్వేష్ చింతల, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని, కేంద్ర పురావస్తు శాఖ ఉమ్మడి జిల్లా మల్లేషం , అసిస్టెంట్ ప్రొఫెసర్ , కార్యక్రమ కోఆర్డినేటర్ ఎం.రాము తదితరులు పాల్గొన్నారు




# నిబద్ధతతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

### డిఎంఏ విపి గౌతమ్

### రాష్ట్ర వ్యాప్త మునిసిపల్ కమిషనర్ లతో వీడియో కాన్ఫరెన్స్

### క్యాంప్ కార్యాలయం నుండి హాజరైన కమీషనర్



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 30 ,మెజర్ న్యూస్: నిబద్ధతతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని డైరక్టరేట్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ( డి ఎం ఏ) విపి గౌతమ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్త మునిసిపల్ కమిషనర్ లు అధికారులతో సోమవారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. స్వచ్ఛతాహి సేవ, భువన్ అప్ ద్వారా అసెస్మెంట్ ల నమోదు, అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏ బి సి) కేంద్రాల నిర్వహణ, డి ఆర్ సి కంపోస్ట్ షెడ్ లలో సేకరణ, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్(యూ పి హెచ్ సి లు) , వన మహోత్సవం సందర్భంగా నాటిన మొక్కలు పురోగతి, సానిటేషన్ నిర్వహణపై సంబంధించి కమీషనర్ లు అధికారుల క్షేత్రస్థాయి తనిఖీలు, డెంగ్యూ కేసుల తో పాటు కుక్క కాటు సంబంధిత కేసులు, ఎల్ఆర్ఎస్ పురోగతి వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, మోడల్ మార్కెట్ల నిర్మాణాల పనుల పురోగతి, మున్సిపాలిటీల ఓపెన్ ల్యాండ్స్ వాటర్ టాక్స్, డిమాండ్ స్టేటస్, జనన మరణ ధృవీకరణ పత్రాల జారీ, భవన అనుమతుల జారీలో పెండెన్సీలు తదితర అంశాల పని తీరును అడిగి తెలుసుకుని, ఆయా పారామిటర్లను సకాలంలో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమం లో సీఎంహెచ్వో డాక్టర్ రాజేష్ బయాలజిస్ట్ మాధవ రెడ్డి హెచ్ ఓ రమేష్ పన్నుల అధికారి శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ



తొర్రూరు సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్( సూర్య): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపి) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ హైస్కూల్ మైదానంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ వేడుకల్లో పట్టణంలోని పలు పాఠశాలల,కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చి బతుకమ్మలను పేర్చి సంబురాలు చేయడం జరిగింది.ఈసందర్భంగా ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధారి సిద్దు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ అని బతుకమ్మ ఉత్సవాల్లో తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్కరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా చాలా ఉత్సాహంగా జరుపుకునే సాంప్రదాయం ఉంది అని తెలిపారు.నిజాం విముక్తి పోరాటంలో బతుకమ్మ ఉత్సవాలు ప్రజలకు పోరాట వేదికగా మారి సమైక్యంగా పోరాటం చేసేందుకు ఎంతో దోహదం చేసింది అని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమం లో ప్రజలంతా కలిసికట్టుగా బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉద్యమించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నారు అని తెలిపారు.తెలంగాణ అస్తిత్వానికి సంబంధించిన ప్రతీ పోరాటం లో కీలక భూమిక పోషించిన బతుకమ్మ విశిష్టతను నేటి తరం విద్యార్థిని,విద్యార్థులకు తెలియజేసేందుకు ఏబీవీపి ఈ



బతుకమ్మ ఉత్సవాలను ఏర్పాటు చేస్తున్నదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవిపి పూర్వ రాష్ట్ర నాయకులు పల్లె కుమార్ పైండ్ల రాజేష్ కాగు నవీన్ రాజ్ కుమార్ సంతోష్ నూకల నవీన్ మహేష్ సాయి గణేష్ రవి,విక్కి సంతోష్, శ్రీనాథ్ మౌనిక,స్వప్న,మమత, అఖిల,పావని, నళిని నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# సపాయి అన్న సలాం సపాయి అమ్మ సలాం

### మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యమే మా ధ్యేయం

### మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

### కమిషనర్ పి. శాంతి కుమార్

తొర్రూరు సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం తొర్రూరు మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఆఫీసు మరియు శానిటేషన్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు ఈసందర్భంగా ఛైర్మెన్ కమీషనర్ మాట్లాడుతు సఫాయి అన్న సలాం అన్న సఫాయి అమ్మ సలాం అమ్మ అనే నినాదంతో ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు నిత్యం శానిటేషన్ పనుల్లో నిమగ్నమయి అలాగే ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మన పట్టణంలో మురికికాలువలో,రోడ్లపై ఉన్న చెత్తను మరియు పట్టణాన్ని శుభ్రం చేస్తున్న వారి ఆరోగ్యం పట్ల మా కౌన్సిల్ శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే ఈరోజు మెడికల్ క్యాంపు ఏర్పాటు చెయ్యడం జరిగింది అని మీఇంట్లో వెళ్లే చెత్తను రోడ్లపై మురికికాలువలో వేయకుండా మా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అందచేసి




వారిని గౌరవించాలని అన్నారు మేము అడగ్గానే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన మెడికల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు ఈకార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు. కౌన్సిలర్ గుగులోత్ శంకర్. నాయకులు దొంగరి శంకర్. బిజ్జాల అనిల్. పేర్ల జంప. తూర్పాటి రవి. మేనేజర్ కట్టస్వామి. హెల్త్ అసిస్టెంట్ రాజు. వార్డ్ ఆఫీసర్లు. మున్సిపల్ సానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదర్శవాణి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

దుగ్గొండి సెప్టెంబర్30( మేజర్ న్యూస్): శుక్లాష్టమి వరకు జరుపుకునే బతుకమ్మ, దసరా పండుగలను శ్రీ ఆదర్శవాణి పాఠశాలలో ముందుగానే సోమవారం జరుపుకున్నారు.ఆడబిడ్డల ఆటపాట, రంగురంగుల హరివిల్లుల అందమైన సుగందాల సువాసనలు విరజిల్లే అందాల పూలను ఒక పాత్రలో పేర్చి,విద్యార్థులు తమ ఆనందాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి గారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు జీవన విధానానికి ప్రాతికగా నిలిచే ఈ పండుగ రాష్ట్రవ్యాప్తంగా జరుపుకునే తీరొక్క పూల పండుగగా ఇది ఆడపడుచుల పండగ అని పేర్కొన్నారు. అలాగే గౌరమ్మను పసుపు కుంకుమ పూలు, పండ్లు పలహారాలతో పూజించే ఈ పండుగను ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో కాకుండా దేశ విదేశాలలో కూడా ఈ పండుగను జరుపుకుంటున్నారని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే విద్యార్థులు చదువుతోపాటు సాంప్రదాయమైన పండుగలను, పండుగ వివరాలను ప్రతి ఒక్కరు



తెలుసుకోవాలని విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి ప్రిన్సిపాల్ మణికంఠ రవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## టీఎస్ యుటిఎఫ్ డోర్నకల్ మండల కమిటీ ఎన్నిక

డోర్నకల్ సెప్టెంబర్ 30: మేజర్ న్యూస్ (సూర్య): టీఎస్ యుటిఎఫ్ డోర్నకల్ మండల్ కమిటీ ఆదివారం జరిగిన11వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్య దర్శి నామా. వెంకటేశ్వర్లు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వివేక్ తెలిపారు.డోర్నకల్ మండల అధ్య క్షుడిగా అబ్దుల్ అజీజ్,ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్ కోశాధికారిగా రామకృష్ణ ఉపాధ్యక్షులుగా గ్రేసమ్మ,అమీన్ కార్యదర్శులుగా కోట.వెంకన్న, లక్ష్మి ప్రసాద్,వరలక్ష్మి, సీతారా ములు, చంద్ర శేఖర్, అనూష,అడిట్ కమిటీ కన్వీనర్ శంకరయ్య, సోషల్ మీడియా కన్వీనర్ గా అనిత కల్చరల్ కన్వీనర్ గా సీతారామారావు జిల్లా డెలిగేట్స్‌గా శంకర్ సోమరబోయిన .శ్రీనివాస్ సాహెబ్ అలీ,అమీనా,వివేక్ శ్రీలక్ష్మి ని ఎన్నుకున్నారు ఈ సమావేశంలో సీనియర్ నాయకులు డాక్టర్ రామచంద్రయ్య ,సినీయర్ నాయకులు తుమ్మ వెంకటప్పయ్య,కొత్త గోపిరెడ్డి, డి నాగేశ్వరరావు,ఎఫ్ డబ్ల్యూ కన్వీనర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ



చెన్నారావుపేట సెప్టెంబర్ 30 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని పలు పాఠశాలలను మండలవిద్యాశాఖాధికారిని బైరి సరళ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని గుడ్ షెఫర్డ్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో గుడ్ షెఫర్డ్ ప్రైవేట్ పాఠశాల యొక్క గుర్తింపు పత్రాలను సెక్షన్ గుర్తింపు పత్రాలను పాఠశాలలోని విద్యార్థుల హాజరు రిజిస్టర్లు ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే యూ డైస్ ఫార్మాట్ ను ఎంఆర్సి కార్యాలయంలో అందించాలని ఫార్మటివ్ 1, 2 రిజల్ట్ ను ఆన్ లైన్ లో త్వరగా అప్లోడ్ చేయాలని తెలిపారు. రాష్ట్ర విద్యా శాఖ వారి ఆదేశాలను పాటించాలని సెలవులలో పాఠశాలలను నడుపకూడదని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కున్యాస్ మోక్ టెస్ట్ రిజల్ట్ ను, ఫార్మటివ్ 1, 2 టెస్ట్ ల మార్కులను త్వరగా అప్లోడ్ చేయాలని తెలిపారు. యూ డైస్ ఫార్మాట్స్, సెప్టెంబర్ మాసం మధ్యాహ్న భోజన రిపోర్ట్ లను ఎంఆర్ సి కార్యాలయంలో అందించాలని సూచించారు. ఉపాధ్యాయుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపెల్లి ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, కుమారస్వామి, శాంత మేరీ, శ్రావణ్, రవీందర్, యాకుబ్, శేఖర్ బాబు, సిఆర్పీ బాలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



కాటారం, సెప్టెంబర్ 30, మేజర్ సూర్య న్యూస్: మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కుంభం రామ్ రెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పుట్ట మధు వెంట జక్కు రాకేష్, మండల ఇన్చార్జ్ జోడు శ్రీను, జక్కు శ్రావణ్, నలివెద్ది శ్రీను, చీర్ల బాపు, లక్ష్మయ్య, తోట రమేష్, పన్నీరు స్వామి, పాగా రజాకర్, మహేష్, తాటి రాజకుమార్ పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### నిశిధర్ రెడ్డి



శాయంపేట, సెప్టెంబర్ 30,(సూర్య న్యూస్ ) : భారతదేశం అభివృద్ధి చేద్దాలంటే అది భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని, దేశం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న సేవలను గుర్తించాలని బిజెపి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కప్పుల గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిశిధర్ రెడ్డి పాల్గొని సభ్యత్వ నమోదు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అగ్రదేశంగా భారతదేశం ఉండాలనే సంకల్పం తో అహర్నిశలు విశ్రాంతి లేకుండా పని చేస్తున్నారని అన్నారు. దేశ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్న నాయకుడన్నారు. అందుకే ప్రజలందరు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి భారతీయ జనతా పార్టీకి 8800002024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్, నాయకులు వంగల భాస్కర్ రెడ్డి, చెంద్రమౌళి, పైడి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారుడు దండు తిరుపతి మృతి తీరనిలోటు

### మొగుళ్ళ పల్లి మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి



మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య ): మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు దండు తిరుపతి మృతి తీరని లోటు అని మొగుళ్ల పల్లి మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి అన్నారు . సోమవారం దండు తిరుపతి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తిరుపతి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెక్క శ్రీధర్, శనిగరపు శ్రీనివాస్, బండారి రామస్వామి, ఎరబాటి మహేందర్, అరికాంతపు అన్నారెడ్డి, బండారి బిక్షపతి, దేవునూరి కుమారస్వామి, గుడిమల్ల రమేష్,కార్తీక్ మంగళపల్లి సాంబయ్య,తదితరులున్నారు.

## ముస్తాబవుతున్న కనక దుర్గమ్మ మండపాలు



వెంకటాపురం నూగూరు సెప్టెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో రజక బజారులో సోమవారం కనక దుర్గమ్మ మండపం ముస్తాబు చేస్తున్నారు. వచ్చే నెల 3నుండి గ్రామాలలో పండుగ మొదలవుతుందని కమిటి సభ్యులు అన్నారు. 9 రోజుల పాటు గ్రామాలలో ఆ తల్లికి పూజలు జరుగుతాయని, దీనితో మండపాలు విద్యుత్ కాంతులతో కలకల్లాడుతాయని, సందడి వాతావరణం నెలకొననుంది. ఈ కార్యక్రమంలో యువత, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ ను అభివృద్ధి చేస్తాను ఎమ్మెల్యే హామీ



కాశిబుగ్గ 30 సెప్టెంబర్ మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ కమిటీ తరపున విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు సోమవారం ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ కమిటీ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాగరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎన్టీఆర్ నగర్ లోని సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు అదేవిధంగా స్మశాన వాటిక, కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే నాగరాజును కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ 14వ డివిజన్ లోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగా ఎన్టీఆర్ నగర్ లోని మిగిలిన సిసి రోడ్లు డ్రైనేజీ పనులతో పాటు స్మశాన వాటిక అభివృద్ధి పనులకు కమిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిట్ట నగేష్ ఉపాధ్యక్షుడు ఆర్మూర్ కుమార్, నాయకులు ఓర్సు అంజయ్య, కొమ్ము వినయ్, మహిళా అధ్యక్షురాలు ఎస్.కె శైజాజి,యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్, శోభ, కాసర్ల రఘు, యాంసాని సందీప్, ఆవుల అజయ్, వెంకట్రాజం, రమ్య, ప్రమీల, సరోజన, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# నడి కూడ మండల కేంద్రంలో మెడికల్ క్యాంపు

### గ్రామాల పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

పరకాల రూరల్ సెప్టెంబరు 30 మేజర్ న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి ఆధ్వర్యం లో నడికుడ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు 14 గ్రామాల గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి మరియు పంచాయతీ రాజ్ సిబ్బందికి మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. మండల మెడికల్ ఆఫీసర్ రాయపర్తి పిహెచ్ సి డాక్టర్ స్వాతి మరియు సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమం లో





భాగంగా ప్రత్యేకమైన క్యాంప్ ఏర్పాటు చేసి పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి సరైన మందులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనూహ్య మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ సిబ్బంది అనారోగ్యం పై తగు జాగ్రత్తలు తీసుకోవాలనిఅన్నారు. వ్యాధి బారిన పడినప్పుడు వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. తప్పనిసరి పరిస్థితులలో రాయపర్తి పి హెచ్ సి గాని పరకాల సివిల్ హాస్పిటల్ గాని సంప్రదించి ట్రీట్మెంట్ తీసుకోవాలని కోరారు. మీరు నిర్వహించే పనులలో వివిధ పనిపుట్లను వాడాలని చేతులకు మరియు కాళ్లకు గ్లౌజులు వేసుకొని పని చేయాలని అన్నారు. ఈ మెడికల్ క్యాంపులో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ శిబిరం లో డాక్టర్ వంశీ,స్థానిక ఎంపీడీవో గ, పంచాయతీరాజ్ సిబ్బంది, హెల్త్ ఆఫీసర్ రాజకుమార్, హెల్త్ అసిస్టెంట్లు వేణుగోపాల్, కిషోర్ ఏఎన్ఎంలు భాగ్యలక్ష్మి, కల్పన ల్యాబ్ టెక్నీషియన్ ఆశా వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల పారిశుధ్య కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం

### పారిశుధ్య కార్మికులు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్

పరకాల రూరల్ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్: గ్రామాలలో పనిచేసే పారిశుధ్య కార్మికులు ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఆరోగ్య భద్రత పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని నడికుడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తెలియజేశారు. సోమవారం నడికుడ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నడికుడ మండలంలోని 14 గ్రామాల పారిశుధ్య కార్మికులు 74 మందికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం జరిగింది. అనంతరం పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. అని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య. కార్మికులు పనులు చేసేప్పుడు రక్షణ గా గ్లౌవ్స్, షూస్, హెల్మెట్





లు ధరించాలని కోరారు. అనంతరం మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు పంచాయతీ కార్మికులకు 755 రూపాయలతో సం, ' పాటు ప్రమాద బీమా కల్పిస్తున్నామని తెలిపారు. నడికూడ మండలం లోని 74 మంది పారిశుధ్య కార్మికులకు ఈ ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో. డాక్టర్ అనూహ్య, రాజ్ కుమార్, నడికుడా పంచాయతీ కార్యదర్శి సందీప్ మరియు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ కార్మికులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్ల వంశస్తుల ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన**

**ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న 900 మంది ప్రజలు**

**వైద్య పరీక్షలు చేయించుకున్న అడిషనల్ ఎస్పీ పుల్ల శోభన్ కుమార్**

కమలాపూర్ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రంలో స్థానిక కొత్త బస్టాండ్ ఆవరణలో పుల్ల ఫ్యామిలీస్ ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి దాదాపుగా 900 పైచిలుకు మంది హాజరై వైద్య సేవలు వినియోగించుకోవడం జరిగిందన్నారు. ఏకశిలా హాస్పిటల్స్, మాక్స్ కేర్ హాస్పిటల్, భద్రకాళి డెంటల్ హాస్పిటల్, ప్రముఖ వైద్యుల చే శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ సంధ్యారాణి, ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ , కార్డియాలజిస్ట్ డాక్టర్ అనిల్ కుమార్, పల్మనాలజిస్ట్ డాక్టర్ అభిజాన్ ఆర్థోపెడిక్ డాక్టర్ రణధీర్ కుమార్





జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అశోక్ కుమార్, డెంటల్ డాక్టర్స్ జన్ను మార్టిన్ ,పొన్నం శ్రీనివాస్ పుల్ల కల్పిత లు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు నిర్వహించి మాత్రలు రాశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలు బిపి షుగర్ ఎముకలు , హార్ట్ టుడికో, లాంటి వైద్య పరీక్షలు చేసుకొని వాటికి సంబంధించిన మందులు ఇచ్చారు ఈ క్యాంపు తమకు ఎంతగానో ఉపయోగపడిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. మరిన్ని కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేయడం కోసం ముందుకు వస్తామని ఈ శిబిరం విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పుల్ల శోభన్ కుమార్, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పుల్ల సంజీవరావు, ఎంపీడీవో గుండె బాబు, సీఐ హరికృష్ణ, డా. పుల్ల శ్రీనివాస్, పుల్ల కొమరయ్య, పుల్ల రామస్వామి, పుల్ల శ్రీనివాస్, పుల్ల శంకర్, పుల్ల వినోద్ కుమార్, పుల్ల శోభన్ బాబు, పుల్ల రాజు, పుల్ల ఐలయ్య, పుల్ల పున్నం చందర్, పుల్ల కుమార్, పుల్ల నవీన్, పుల్ల శాంతి కుమార్, పుల్ల రాజేష్, పుల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాల స్థలం కబ్జా...?

**దానం ఇచ్చిన వ్యక్తి పేరుననే తిరిగి**

**నాలుగు గుంటల స్థలం నమోదు..**

**రికార్డులను తారుమారు చేసిన రెవెన్యూ అధికారులు..?**

**29 గుంటలకు 23 గుంటలే రికార్డుల్లో**

**సమాచార హక్కు చట్టంతో ఆధారాలు సేకరించి**

**జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**

**ఎంసిపిఐ మండల కన్వీనర్ మద్రిపెల్లి మొగిలి**



కేసముద్రం,సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజిలోని పశువైద్యశాలకు కేటాయించిన భూమి కబ్జాకు గురైనట్లు ఎంసీపీఐ మండల కన్వీనర్ మద్రిపెల్లి మొగిలి ఆరోపించారు. పశువైద్యశాలకు సంబంధించిన స్థలం కబ్జాకు గురైన విషయాన్ని రెవెన్యూ రికార్డులతో సహా సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కేసముద్రంలో మద్రిపెల్లి మొగిలి మాట్లాడుతూ ...పశు వైద్యశాలకు 50 ఏళ్ల క్రితం సర్వే నెంబరు 305లోని 29 గుంటల భూమిని గ్రామానికి చెందిన ఈరసాని రాంమోహన్ రెడ్డి దానం చేశారని తెలిపారు. ఇట్టి స్థలం కేసముద్రం- వరంగల్ రహదారి వెంట ఉండడంతో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రోడ్డు వైపున 6 గంటల స్థలాన్ని వదిలి 23 గుంటల్లో పశువైద్యశాలను నిర్మాణం చేసినట్లు తెలిపారు.ఈ సర్వే నెంబరులో రోడ్డు కోసం వదిలిన ఖాళీ స్థలాన్ని 2014లో స్థలం దానం ఇచ్చిన ఈరసాని రాంమోహన్ రెడ్డి పేరిట సర్వే నెంబరు 305/1తో 4 గుంటలను తిరిగి రెవెన్యూ రికార్డుల్లో అప్పటి రెవెన్యూ అధికారులు అక్రమంగా నమోదు చేసినట్లు ఆరోపించారు.సమాచార హక్కు చట్టం ప్రకారం ఈ సర్వే నెంబరు వివరాలను సేకరించగా ఈ విషయం బట్టబయలు అయిందని ఆయన తెలిపారు.ఇదే సర్వే నెంబరులో 305/2తో మరో 3 గుంటలను 'ఆబాది' కింద నమోదు చేసినట్లు ఆరోపించారు.పశు వైద్యశాలకు కేటాయించిన భూమిలోంచి అక్రమంగా 7 గుంటలను రెవెన్యూ రికార్డులను మార్చడంతో సదరు ఈరసాని రాంమోహన్ రెడ్డి ఆయన కుమారుడు ఈరసాని వెంకటేశ్వర్లు కలిసి ఇతరులకు అక్రమంగా డోర్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ ద్వారా ప్లాట్లుగా విక్రయించినట్లు ఆరోపించారు.305/1 సర్వే నెంబరులో 4 గుంటలు వ్యవసాయ భూమిగా నమోదైనప్పటికీ నాలా కన్వర్షన్ లేకుండా కేవలం డోర్ నెంబరు ద్వారా రిజిస్ట్రేషన్లు చేసినట్లు ఆరోపించారు.దయా మయులైన జిల్లా కలెక్టర్ స్పందించి ఇట్టి విషయంపై విచారణ జరిపి పశువైద్యశాల ప్రహరీ వెంట ఉన్న స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్ల రిజిస్ట్రేషన్ల ను రద్దు చేసి భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని మద్రిపెల్లి మొగిలి కోరారు. ఆయన వెంట ఎంసిపిఐ మండల సహాయ కన్వీనర్ జాటోత్ బిచ్చా నాయక్ ఉన్నారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ కాలేరు యాదగిరి



కేసముద్రం,సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి సోమవారం మండలంలోని అన్నారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల, ధర్మారం తండ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలోని విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. అదేవిధంగా గణితంలో చతుర్విధ ప్రక్రియలు,తెలుగు, ఆంగ్లము లో రాయడం చదవడం మీద విద్యార్థులను ప్రశ్నించి వారి చేత సమాధానాలు తెలుసుకున్నారు.ఎంపీ యుపీఎస్ అన్నారం లో 3వ,6వ తరగతికి విద్యార్థులకు నిర్వహిస్తున్న నాస్ పరీక్షను పరిశీలించారు. దీంతో పాటు ఎంఈఓ యాదగిరి పాఠశాలలోని 7వ,తరగతి విద్యార్థులకు గణితమును బోధించారు. అనంతరం ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి ప్రగతిలో రావడానికి ఉపాధ్యాయులు అందరూ కష్టపడి పని చేయాలని, సమయపాలన పాటించాలని,తరగతి గదిలో సెల్ ఫోన్స్ వాడకూడదని తెలిపారు. వృత్తి నిబద్ధతతో పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని ఎంఈఓ ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీధర్,నాగన బోయిన వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఎస్ సోని,బి.దీపిక,డి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన మిత్రబృందం



కేసముద్రం, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): కల్వల గ్రామంలో గణపారపు ప్రభాకర్ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం ప్రభాకర్ తో 10వ తరగతి చదివిన మిత్రబృందం తమ స్నేహితుడు, మృతుడు ప్రభాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం,రూ.5 వేల నగదు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకొని ప్రభాకర్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మృతుడు ప్రభాకర్ మిత్రులు దయ్యాల యాకన్న, సామల చంద్రశేఖర్,మరాటి ప్రవీణ్, చిలుకూరి రాజు, కొంతం అశోక్, పెద్దారపు అశోక్, బొగ్గుల చంద్రం, సంద రమేష్, చిలుకూరి ఐలేష్, కొమ్మాల మధు, చందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట సెప్టెంబర్ 30 (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు సోమవారం పరామర్శించారు. మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కందుల సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. అతని మృతదేహం పై కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి సోమవారం నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ననుమాస వీరస్వామి, మాజీ ఉప సర్పంచ్ లు బండారి సత్యం, నను మాస కరుణాకర్, నాయకులు పోలెపల్లి బిక్షపతి, శంకేసి రంజిత్, అలువాల శ్రీనివాస్, పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

# మెగా జాబ్ మేళ సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏ.బి ఫంక్షన్ హాల్ లో ఈనెల తేది: 08:10:2024 మంగళవారం నాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుంది అందుకు సంబంధించిన వాల్ పోస్టర్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఈ జాబ్ మేళా త్రిడ్జ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సౌజన్యంతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 40+ కంపెనీలకు పైగా పాల్గొనడం జరుగుతుంది. కనీస వేతనం 12000/- నుంచి మొదలు ఉంటుందని, 10వ తరగతి, ఇంటర్, డిప్లమో, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ అండ్ ఫార్మసీ మొదలగు విద్యార్హత కలిగిన యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు వాల్ పేపర్ లోని స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ ఉంటుంది అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మెగా జాబ్ మేళాకు



హాజరయ్యే యువతి, యువకులు బయోడేటా ఫామ్ తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డిఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, టౌన్ సీఐ దేవేందర్, బయ్యారం సీఐ రవి, రూరల్ సీఐ సరవయ్య, ఎస్.బి సీఐ చంద్రమౌళి, త్రిడ్జ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ చందర్, సందీప్ పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ ఉద్యోగులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

గీసుగొండ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మల్టీపర్పస్ వర్కర్లు ఎప్పటికప్పుడు ఆరోగ్యంపై జాగ్రత్త తీసుకోని,తగు పరీక్షలు చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతా హి భారత్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయం ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను ఆయన పరిశీలించారు. హెల్త్ క్యాంప్ లో గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది వారి ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని,ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో గీసుగొండ తహసిల్దార్ రియాజుద్దీన్, ఇంచార్జి ఎంపిడిఓ కమలాకర్ ,మండల వైద్యాధికారి డాక్టర్ దేవేందర్, పల్లె దవాఖాన డాక్టర్లు,హెల్త్, సూపర్ వైజర్ ఏ.కిరణ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్లు,



ల్యాబ్ టెక్నీషియన్లు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అర్బన్, సెప్టెంబర్ 30 , మేజర్ న్యూస్: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న మిగిలిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పాలకుర్తి మండలం, హాట్య తండా, ముస్కోల గూడెంకు చెందిన కె. బుచ్చిరెడ్డి, కె. సోమ నర్సయ్య రెవెన్యూ శాఖకు సంబంధించి భూమి సర్వే నెంబర్ తప్పుగా పడిన విషయం గురించి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకున్నారు.ఎర్రగొల్ల.పహాడ్ గ్రామం, జనగామ మండలానికి చెందిన చిర్ర మల్లికాంబ, రెవెన్యూ శాఖకు సంబంధించి తమ సొంత భూమిలో అక్రమంగా వేసిన బోరు బావిని సీజ్ చేయుట గురించి తగిన చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు. జిల్లా కేంద్రంలోని గణేష్ వీధికి చెందిన కొంగ శ్రీనివాస రావు, నాణ్యత లేని డ్రైనేజీ కట్టడాలను నిలిపి, నాణ్యమైన కట్టడాలను కట్టించుట గురించి ఆర్జీ ద్వారా కోరారు. బొమ్మకూరు గ్రామం నర్మేట మండలానికి చెందిన గ్రామస్థులు చింతలకుంట చెరువు ఊరికి ఆనుకొని ఉందని ఈ చెరువు విస్తీర్ణం పెంచి నీరు నిల్వ ఉండేలా చెయ్యాలని, అలాగే బుడంచకుంట చెరువు కబ్జాకు గురి కాకుండా విస్తీర్ణం పెంచుట కోసం వినతిపత్రం అందజేశారు. జీడికల్లు గ్రామం లింగాల ఘనపురం మండలానికి చెందిన కె. మాధవి ఇళ్లు నిర్మించుట కొరకు ఆర్థిక సహాయం గురించి అర్జీ చేశారు.ప్రజావాణిలో 47 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డిఓలు కొమురయ్య, వెంకన్న, డిఆర్డిఓ వసంత, డిఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి , డిబ్ల్యూఓ జయంతి, డిఎఓ , వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

### తిమ్మనకుంట ను పరిశీలించిన సబ్ కలెక్టర్ మాయాక్ సింగ్



కాటారం ,సెప్టెంబర్ 30, మేజర్ సూర్య న్యూస్: కాటారం గ్రామపంచాయతీ లో గల తిమ్మన కుంట స్థలాన్ని కాటారం సబ్ కలెక్టర్ మయాంగ్ సింగ్ పరిశీలించారు. ఇటీవల మండలానికి చెందిన కొందరు నాయకులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్కు తిమ్మనకుంట స్థలం ఆక్రమణకు గురవుతుందని ఫిర్యాదు చేయగా సోమవారం నీటిపారుల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. తిమ్మన కుంట స్థలాన్ని మినీ స్టేడియం కోసం ప్రభుత్వం కేటాయించగా నిధుల లేమితో పనులు జరగడం లేదని సబ్ కలెక్టర్కు అధికారులు తెలిపారు. తిమ్మనకుంట స్థలాన్ని పరిశీలించి నూతనంగా ఆధుని ఏర్పాటు చేయాలని రెవెన్యూ, నీటిపారుల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ సతీష్, ఏఈ రాజేష్, ఆర్ ఐ వెంకన్న, సర్వేర్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.



## అక్కల్ చెడ గ్రామాన్ని సందర్శించిన ఎంపిడిఓ శ్రీవాణి

చెన్నారావుపేట సెప్టెంబర్ 30 (సూర్య మెజర్ న్యూస్): మండలంలోని అక్కల్ చెడ గ్రామాన్ని చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి సోమవారం సందర్శించారు. అక్కల్ చెడ గ్రామాన్ని డిజిటల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామంలోని పరిసరాలను పరిశీలించినట్లు తెలిపారు. త్వరలో ఇంటింటికి సర్వే నిర్వహించి గ్రామంలో మౌలిక వసతులను కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి డిజిటల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చేరాలు, జిపి సిబ్బంది బోనగిరి కొమ్మాలు, మేడి ఎల్లగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



## పిఏసిఎస్ చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి

కాటారం, సెప్టెంబర్ 30, మేజర్ సూర్య న్యూస్: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ చేయమని గారే పల్లి (కే )ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అందరు సహకారంతోనే సొసైటీ అన్ని రంగాల్లో దూసుకుపోతుందని తెలిపారు. రైతులకు అన్ని రకాల రుణాలను సకాలంలో అందిస్తున్నామని తెలిపారు. గతంలో కంటే సొసైటీలో రైతులందరికీ ఎరువులను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో ఎరువుల దుకాణాన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. సొసైటీలో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మాఫీ చేయాలని ప్రభుత్వానికి సర్వసభ సమావేశం ద్వారా ఏకగ్రీవ తీర్మానం చేసి వ్యవసాయ శాఖ మంత్రి కి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్లో కాటారం సంబంధించిన దాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తామని, రైతులకు ఇబ్బంది కలగకుండా మరి కొత్త ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ఓటుకు నోటు అమ్ముకోకుండా అభివృద్ధి చేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సర్వసభ సమావేశాలలో గోదాములు, పెట్రోల్ పంపు, ఫంక్షన్ హాల్ తీర్మానాలు చేస్తున్నారే తప్ప వాటి ఆచరణలో తేవడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు మేలు జరిగే



కార్యక్రమాలను ఎంచుకొని ముందుకు పోవాలని సూచించారు. గోదాములు, పెట్రోల్ పంపు కాకుండా రైతులకు అవసరమయ్యే మిల్లులను ఏర్పాటు చేయాలని సభా దృష్టికి తీసుకువచ్చారు. సొసైటీ కి సంబంధించిన నివేదికలను సీఈవో సతీష్ చదివి వినిపించారు.. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దెబ్బేట స్వామి, డైరెక్టర్లు వేము నూరి ప్రభాకర్ రెడ్డి, బాసాని హిమాకర్, చీమల సత్యం, జక్కుల అజయ్ కుమార్, అయిలి రాజబాబు, మరపాక రాజేశ్వరి, అయితే కృష్ణవేణి, బండి రమేష్, దంద్రు రాజయ్య రైతులు కుంభం రమేష్ రెడ్డి, దోమల సమ్మయ్య, పంతకాని సడవలి, పురుషోత్తం, రాజయ్య, మల్లయ్య, గౌని సుధాకర్, పిఏసిఎస్ సిబ్బంది గోపాల్, తదితరులు పాల్గొన్నారు



## కోళ్ల ఫారాన్ని నిలిపివేయాలని కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

రాయపర్తి సెప్టెంబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని మంచినీటి చెరువు సమీపంలో ఉన్న సత్యనారాయణ కోళ్ల ఫారం నుండి వస్తున్న వ్యర్థ పదార్థాల వలన చెరువు కలుషితం అవుతుందని అట్టి కోళ్ల ఫారాన్ని మూసివేయాలని రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి గారికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాయపర్తి గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా మంచినీటి చెరువు నుండి నీటిని తెచ్చుకొని తాగుతున్నమన్నారు గత కొన్ని సంవత్సరాలుగా సత్యనారాయణ (హచ్చరిస్) కోళ్ల ఫారం నుండి వస్తున్న వ్యర్థ పదార్థాల వలన ఆ చెరువు లోని నీరు పూర్తిగా కలుషితమైందన్నారు కనీసం పశుపక్షాదులు కూడా ఆ నీటిని త్రాగలేని పరిస్థితి ఏర్పడిందన్నారు చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు కలెక్టర్ గారు స్పందించి నీటిని కలుషితం చేస్తున్న సత్యనారాయణ కోళ్ల ఫారాన్ని మూసివేసి మా యొక్క గ్రామస్తులు సమస్యను పరిష్కరిస్తారని నమ్మకంతో ఈరోజు పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలివచ్చి కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశామన్నారు కలెక్టర్ గారిని కలిసిన వారిలోగ్రామస్తులు భాస్కరరావు కోటేశ్వరరావు మచ్చ నీలయ్య సుధాకర్ రమేష్ వెంకన్న యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# నాస్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి

### విద్యా ప్రమాణాలను పెంచాలి

### జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ



గీసుగొండ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థుల్లో విద్యాసామర్థ్యాలు పెంచాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ అన్నారు. సోమవారం వంచనగిరి మోడల్ మోడల్ స్కూల్ , కస్తూర్బా బాలిక విద్యాలయం, శాయంపేట హవేలీ ప్రాథమిక ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేషనల్ అచీవ్ మెంట్ సర్వే (నాస్) మోడల్ పరీక్షలను ,ఉపాధ్యాయ, విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 4న దేశవ్యాప్తంగా నాస్ ఫైనల్ టెస్ట్ కి విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యాసామర్థ్యాలు వచ్చే విధంగా చూడాలన్నారు. వంట నిర్వాహకులు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. విద్యార్థుల్లో విద్యాసామర్థ్యాన్ని ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఫార్మేటివ్ అసెస్మెంట్ ఫలితాలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం ద్వారా విద్యార్థుల హాజరు శాతాన్ని ప్రతిరోజు తప్పకుండా అప్లోడ్ చేయాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత,హెచ్ఎంలు సంపత్, రాజేశ్వరి,ఎస్ ఓ హిమబిందు, సీఆర్పీ తాబేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## క్యాంటీన్ల నిర్వాహణలో శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుంది

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య:మహిళా శక్తి కాంటీన్ల నిర్వహణలో మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో మహిళా శక్తి కాంటీన్లు ఏర్పాటులో శిక్షణ పూర్తి చేసుకున్న మండల సమాఖ్య సభ్యులకు, ఈవెంట్ మేనేజ్మెంట్ పూర్తిచేసిన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాంటీన్లు విజయవంతంగా నిర్వహించేందుకు శిక్షణా కార్యక్రమాలు సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. మహిళా శక్తి కాంటీన్లు మహిళలకు ఆర్థికంగా స్వావలంబనం సాధించే దిశగా కీలకంగా మారనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ అవినాష్, ఏపీడీ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి ఎస్ఐ సుధాకర్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని భూపాలపల్లి ఎస్ ఐ సుధాకర్ అన్నారు.జిల్లా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్, అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకను పురస్కరించుకొని కళాశాల, పాఠశాలల్లో వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు భూపాలపల్లి ఎస్సై సుధాకర్ చేతుల మీదుగా సోమవారం బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మహనీయుల చరిత్రలను చదవాలని, మంచి సమాజం కోసం పాటుపడాలని విద్యార్థులను కోరారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా కంటే చదువుల్లో పోటీ పడి ఉన్నత స్థాయిలో వుండాలని కోరారు. విద్యార్థులు, యువకులు గంజాయి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోత్కు.ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు క్యాతరజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, పోతుల పవన్,ఓద్దులసాకేత్ రెడ్డి, కొమ్మెర రమేష్ చారి, రాజుల శివ, గోలి లావణ్య, గడ్డం స్వరూప విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.